



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 23 అక్టోబర్ 2025


# అక్రమ గేటెడ్ కమ్యూనిటీల పంజా!

## అనుమతులు లేకుండానే వెంచర్లు, గోడలు, గేట్లు వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు రైతుల కష్టాలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో గేటెడ్ కమ్యూనిటీల పేరిట అక్రమ వెంచర్లు నిర్బంధంగా కొనసాగుతున్నాయి. ప్రాథమిక లేఔట్ అనుమతులు మాత్రమే తీసుకుని, పూర్తి అనుమతులు లేకుండానే ప్రహరీ గోడలు, గేట్లు, రోడ్లు, రిసార్ట్స్ నిర్మించడం సామాన్యంగా మారిపోయింది.రైతులకు రోడ్డే లేకుండా గేట్లు మూసేసిన వెంచర్లు వెంచర్ యజమానులు చుట్టుపక్కల గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లే రహదారులను మూసేసి గేట్లు ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారికి కూడా ప్రవేశం నిరాకరిస్తూ "గేటెడ్ కమ్యూనిటీ" పేరుతో ప్రజా మార్గాలను అడ్డుకోవడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.

**రిసార్ట్స్ పేరుతో వ్యాపారం అనుమతులు మాత్రం లేవు**

వందల ఎకరాల్లో వెంచర్లు ఏర్పడి,

మిగతా 2 లో..

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి

- అందోల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి.
- చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.
- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.
- దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

రాష్ట్రం ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య



మిగతా 2 లో..

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ఉపాధ్యాయునిగా మారిన కలెక్టర్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల వెల్మకన్నె గ్రామంలో బుధవారం నాడు విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైందన్నారు.

మిగతా 2, 9లో..

## జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా

# అనుమతులు మంజూరు చేయాలి

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ పిలుపు

## ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

## : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి, అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్‌గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం

మిగతా 2 లో..

## పంచాయతీలపై పట్టు వదలని

# మాజీల వ్యవహారం?



కొండాపూర్ మేజర్ న్యూస్

20 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా పంచాయతీలపై పట్టు వదలని మాజీ సర్పంచులు ప్రభుత్వ నిధులను సొంత ఖర్చులుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నాలు కొండాపూర్ మండల పరిధిలో పలు గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం ముగిసి సుమారు 20 నెలలు పూర్తయినా, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అయితే కొన్ని గ్రామాల్లో అధికారులు తరచుగా పర్యటించకపోవడం వల్ల, తాజా మాజీ సర్పంచులు తమకే అధికారం ఉన్నట్లు ప్రవర్తిస్తూ

మిగతా 2 లో..

# అక్రమ గేటెడ్ కమ్యూనిటీల పంజా!



(మొదటి పేజీ తరువాయి..)

వాటిలో కొన్నింటిలో రిసార్ట్స్ నిర్మించి ఆన్‌లైన్ బుకింగ్స్ ద్వారా వ్యాపారం సాగిస్తున్నారు. కానీ ఈ రిసార్ట్స్‌కి ఎటువంటి అధికారిక అనుమతులు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**కాలువలు, కుంటలు కూడా కబ్జాకు గురి**

వెంచర్ల విస్తరణలో భాగంగా ఇరిగేషన్ నాళాలు, ప్రభుత్వ కాలువలు, కుంటలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. పచ్చని పంటల మధ్య ఇప్పుడు కాంక్రీట్ గోడలే కనపడుతున్నాయి. ఈ వ్యవహారంపై గ్రామస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ఏ చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.

**కథనాలు వచ్చినా కదలని అధికారులు**

వార్తాపత్రికల్లో పలు సార్లు కథనాలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా, అధికారులు "చూస్తాం... చర్యలు తీసుకుంటాం" అని చెప్పి వెళ్లిపోవడమే పరిపాటిగా మారిపోయింది. ఇప్పటికే సుమారు వెయ్యి ఎకరాల భూమి వెంచర్ల నిర్మాణాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు.

**కలెక్టర్ జోక్యం అవసరం**

జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న కొండాపూర్ మండలంలో ఈ అక్రమాలు బహిరంగంగా జరుగుతున్నా, అధికారుల నిర్లక్ష్యం ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు అంటున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని, అక్రమ నిర్మాణాలను పరిశీలించి, రైతుల రహదారులు, ప్రభుత్వ భూములు రక్షించడానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పంచాయతీలపై పట్టు వదలని మాజీల వ్యవహారం?

(మొదటి పేజీ తరువాయి..)

పంచాయతీ వ్యవహారాలను నడిపిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు కూడా మాజీ సర్పంచుల మాటనే వింటున్నారు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ నిధులను ఉపయోగించి జరుగుతున్న పనులను తామే స్వయంగా ఖర్చు చేస్తున్నామని ప్రచారం చేస్తూ ప్రజలలో మళ్లీ ఇమేజ్ క్రియేట్ చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.

**మాజీ సర్పంచుల హడావిడి మొదలు**

ఇటీవల ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు విడుదల చేయడంతో కొందరు మాజీ సర్పంచులు తమ గ్రామాలకు రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో ఇంకా అధికారంలో ఉన్నట్లే వ్యవహరిస్తూ కనిపిస్తున్నారు.

ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న సమయంలో కూడా పరోక్షంగా గ్రామాల్లో పనులు నిర్వహించిన సంఘటనలు చోటు చేసుకున్నాయని సమాచారం.

**ప్రలోభాల పర్వం మొదలైంది**

కొంతమంది మాజీ సర్పంచులు రాబోయే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో గ్రామ ప్రజలను ఆకర్షించేందుకు త్రాగునీటి బోర్లు వేయించడం, ప్రజలకు చిన్న స్థాయి కార్యక్రమాలు చేయడం, ప్రలోభకార చర్యలు చేపడుతున్నారని గ్రామస్థుల వాదన.

ఇక మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో ఆర్థికంగా బలపడిన మాజీ ప్రజాప్రతినిధులు, తమకనుకూల రిజర్వేషన్ వస్తుందని ఆశతో గ్రామాల వైపు తిరిగి చూపులు సారిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

ప్రత్యేక అధికారులు, పంచాయతీ సిబ్బంది తాజా మాజీ సర్పంచులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల పక్షాన ప్రభుత్వం పంపిన నిధులు, అభివృద్ధి పనులను తాము సొంతంగా ఖర్చు చేస్తున్నట్లు చెప్పే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకోవాలని సూచించారు.రా మెటీరియల్స్ సరఫరా, భూకమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి, పూర్తి అయిన ఫైళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ ంటీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు మరియు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని. అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి




కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం అందోల్ మార్కెట్ యార్డ్ లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు . రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు . దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధర కు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం దాన్యం పంటల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు . కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్ లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ల ( ఎఫ్ పి ఓ) ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు . అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో చెరువు , కుంటలు ఉన్నాయన్నారు . 2005 – 06 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి సహకారం తో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు . నియోజక వర్గం లో వరి , పత్తి పంటలు అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారన్నారు. . జిల్లాలో సాగు నీటి వ్యవస్థ కు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్( రెవెన్యూ )మాధురి , అందోల్ ఆర్డీవో పాండు , రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు సురేందర్ గౌడ్ , చిట్టిబాబు , కళాలి రమేష్ గౌడ్ , పిఏసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .



## ఉచిత వైద్య శిబిరం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం టి ఆర్ ఆర్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది 8, 9, 10 తరగతుల బాల, బాలికలకు కంటి పరీక్షలు, చర్మవ్యాధి పరీక్షలు ,సాధారణ వైద్య పరీక్షలు చేశారు. అనంతరం జింకోవిట్ సిరప్ లు, మల్టీ విటమిన్, ఐరన్ టాబ్లెట్లు ఉచితంగా అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు సూచించారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొగిలి మాల, డాక్టర్లు తిరుమలేష్, విగ్నేష్ , స్రవంతి , శ్రియ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తికి చెందిన శంకర్ (19) గత 15 రోజుల క్రితం దుర్గ భవాని మాలను ధరించి తుల్జా భవాని అమ్మవారి దర్శనానికి వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యాడు. ప్రాణాపాయం తప్పి చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి రమేష్ రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు. శంకర్ గాయపడడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బాధితుడిని పరామర్శించి భరోసాని కల్పించారు. బాధలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఆపద సమయంలో అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

పిల్లల్లో చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు మా రీసెర్చ్ ఫౌండేషన్ మరియు మా ఇఎన్టి హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఇఎన్టి స్క్రీనింగ్ శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రోటేరియన్ సునితా జి. కుమార్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ 3150 తరఫున విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయబడింది. కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆర్.పి. రాజేశ్వరి, సాహితి, మరియు రాజ్‌కుమార్ హాజరై ప్రోత్సాహం అందించారు.ఈ శిబిరం ద్వారా పలు విద్యార్థుల్లో ప్రారంభ దశలోనే ఇఎన్టి సమస్యలను గుర్తించి, తగిన వైద్య సలహాలు ఇవ్వబడినాయి.



## ప్యాలెస్ హెూటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరావు**

**సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం శివార్ లో గల ప్యాలెస్ హెూటల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ కిషన్ రావు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం ప్యాలెస్ హెూటల్ తమ వ్యాపార లేవా దేవీలను కొనసాగిస్తున్నదన్నారు. డోయన్స్ కౌంటీ వెంచర్ 60 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా షెడ్లు వేసి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ మంజీరా పైప్ లైన్ ద్వారా జంట నగరాలకు నిరందించే భారీ పైపులైన్లు కింద నుంచి వెళ్తున్న వాటిపైన మట్టి రోడ్డు వేసి దాదాపు 20 గుంటల భూమిలో అక్రమంగా పార్కింగ్ చేయిస్తున్నారని అన్నారు. వీటికి ఎలాంటి పన్నులు చెల్లించడం లేదని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ ను రెన్యువల్ చేయించకుండానే హెూటల్ నడుపుతున్నారని, దీనివలన మున్సిపల్ కు రావలసిన ఆదాయం ఇస్నాపూర్ మున్సిపల్ ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందని వాపోయారు. హెూటల్ ద్వారా వచ్చే మురుగు నీటిని పక్కనే ఉన్న కుంటలోకి దారి మళ్ళిస్తున్నారని విమర్శించారు. ఇంత పెద్ద హెూటల్ నిర్వహిస్తున్న క్రమంలో ఎందుకు ఈటీపీ ప్లాంట్ ను ఏర్పాట్లు చేసుకోలేదని ప్రశ్నించారు. రోడ్లను అక్రమంగా ఆక్రమించి వ్యాపార లావాదేవీలను కొనసాగిస్తున్న ప్యాలెస్ హెూటల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు సోమవారం నాడు విన్నవించడం జరుగుతుందని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు శాంత కుమార్, పోచయ్య, రాజు, నర్సింలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి ఓ సొంత ఇల్లు... ప్రభుత్వం ముందడుగు వేయాలి....

### అర్హులకే ఆవాసం..... నిజమైన సంక్షేమం...





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలో స్థానికంగా నివాసముంటున్న కాంట్రాక్టు,కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ఆటో, బస్సు, ట్రాక్టర్ డ్రైవర్లకు , వర్కర్స్ కు హమాలి అసంఘటిత కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి అని అమీన్పూర్ మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు. సిపిఎం నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన నిజమైన నిరుపేద కుటుంబాలకు ముఖ్యంగా ప్రాధాన్యత ఇవ్వాలి. అవినీతి రాజకీయ ప్రభావం లేకుండా పేదవాళ్ళకి ఇల్లు కేటాయించాలి. ప్రభుత్వం గృహ పథకం అమలులో సామాజిక న్యాయం సుస్థిరంగా ఉండేలా చూడాలి అని ఆయన అన్నారు..ఇంటి కలను నిజం చేయండి అర్హుల ఆశలను నెరవేర్చండి. ఎందరో బీద వాళ్ళు ఇంటి కోసం ఎదురుచూపులు ముగియాలి అని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రమైన రాయికోడ్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (TSWREIS) రాయికోడ్ పాఠశాలని మండల విద్యాధికారి మనయ్య ఎల్.ఎఫ్.ఎల్ హెడ్‌మాస్టర్ బి. శ్రీనివాస్ మరియు జెడ్.పి.హెచ్.ఎస్ రాయికోడ్ ఉపాధ్యాయులు శ్రీ ఖైరత్ అలీ సందర్శించారు.పాఠశాలలో బోధనా కార్యక్రమాలు, విద్యార్థుల క్లాస్‌రూం ట్రాన్సిషన్ (తరగతి మార్పులు, బోధన పద్ధతులు) పరిశీలించి, ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని అభినందించారు. విద్యార్థులు పాఠ్యాంశాలపై చూపుతున్న ఆసక్తి, క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.తరువాత పాఠశాలలో వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూచి భోజన నాణ్యత, పరిశుభ్రత పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమతుల ఆహారం అందించడంలో పాఠశాల యాజమాన్యం చూపుతున్న కృషిని ప్రశంసించారు ఈ సందర్శన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది తమ పాఠశాల పట్ల ఉన్న నిబద్ధతను, విద్యార్థుల అభివృద్ధి పట్ల కృషిని వివరించడం జరిగింది అని తెలిపారు



## విష్ణువర్ధన్ రెడ్డికి ఘన సన్మానం

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

ఇటీవల జరిగిన తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఎన్నికల్లో సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి వరుసగా మూడోసారి తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నికవ్వడం జరిగింది ఈ సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులందరూ విష్ణువర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, శ్రీకాంత్, శ్రీనివాస్, మంజుల రెడ్డి, బుచ్చయ్య, సుభాష్ చందర్, నరసింహ, మాణిక్ రెడ్డి, రాములు, దత్తాత్రి, భాస్కర్ వీరితోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో విజయమే లక్ష్యం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరాబోతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో %దీ=హా% ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అబద్దపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్, మరో సారి దొంగ హామీలతో వస్తుందని విమర్శించారు. ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డు చూపించి ఆరు గ్యారెంటీలా అమలుపై ప్రశ్నించలన్నారు.



# రైతుల పక్షపాతి.. కాంగ్రెస్ ప్రభుత్వం

### జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### జోగిపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం
### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్



అందోల్ మేజర్ న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని,

వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకేపీ, డీసీఎంఎస్‌లతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీఓ) ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు ముందుకు వస్తే అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం జోగిపేటలోని మార్కెట్ యార్డ్ లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు . రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు . దళారులను నమ్మొద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే వరి ధాన్యంను విక్రయించాలన్నారు. . జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధర కు కొనుగోలు చేస్తున్నామన్నారు . రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రొత్సహించి క్వింటాలకు రూ.500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు . కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో చెరువు , కుంటలు ఉన్నాయన్నారు . 2005 %–% 06 లో అప్పటి దివంగత వైఎస్. రాజశేఖర్ రెడ్డి సహకారం తో సింగూర్ కాల్వ ద్వారా వల్ల 40 వేల ఎకరాలు సాగుకు నీరందించేందుకు కాల్వల నిర్మాణానికి నిధులను మంజూరు చేసారన్నారు. నియోజక వర్గం లో ఎక్కువ శాతం వరి , పత్తి పంటలను పండిస్తారన్నారు. సాగునీరు , నీటి వ్యవస్థ కు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి , ఆర్డీఓ పాండు , రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మెహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం. జగన్ మోహన్ రెడ్డి , సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , చిట్టుబాబు , కళాలి రమేష్ గౌడ్ , సొసైటీ చైర్మన్ జీఆర్. నరేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

# లారా"మైనింగ్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి

### 15వ తారీకు న జరిగిన పేలుడు పై పూర్తి విచారణ జరపాలి.
### బాధితుడి వివరాలు వెల్లడించాలి.
### "లారా"మైన్స్ సంస్థపై వెంటనే కేసు నమోదు చేయాలి.
### తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ కుమార్ డిమాండ్.



పటాన్ చెరు మేజర్ న్యూస్

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లక్డారం వార్డులోని "లారా"మైన్స్ కు సంబంధించిన క్వారీలో ఈనెల 15న మధ్యాహ్నం సమయంలో జరిపిన భారీ పేలుడు పై పూర్తి విచారణ జరిపి పేలుడు లో గాయపడ్డ బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఆర్ఓ లకు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా పెరుమాండ్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ లక్డారం పరిధిలోని కొన్ని క్రషర్ల యాజమాన్యాలు కనీస నిబంధనలు పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్డారం గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నిబంధనలను పాటించని మైనింగ్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 15న "లారా"మైనింగ్ సంస్థకు సంబంధించిన క్వారీలో భారీ పేలుడు జరపగా అందులో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా నిర్లక్ష్యంగా బొలేరో వాహనంలో గుట్టుచప్పుడు కాకుండా తరలించడాన్ని బట్టి చూస్తే "లారా"మైనింగ్ సంస్థ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అర్థమౌతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి వివరాలు మీడియాకు తెలియడం వల్లా ప్రమాద విషయం వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. మరి వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో.? అని కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఆరోజు జరిపిన భారీ పేలుడు వల్లా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం లో గల రుద్రారం గ్రామం కంపించిందని ఆ గ్రామం నుండి కొందరు యువకులు వీడియోలు తీయడం చూస్తే పేలుడు తీవ్రత ఇట్టే అర్థమౌతుందని అన్నారు. మైనింగ్, కాలుష్య నియంత్రణ శాఖలోని కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్లా కొందరు మైనింగ్ వ్యాపారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. "లారా"మైనింగ్ సంస్థలో ఈ నెల 17న భారీ పేలుడు జరపగా ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా ఈ విషయం స్థానికులకు, పోలీసులకు తెలియకుండా "లారా"మైనింగ్ యాజమాన్యం కుయుక్తులు పన్నిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న "లారా" మైనింగ్ సంస్థలో జరిపిన పేలుడు, బాధితుడిని నిర్లక్ష్యంగా తరలించడం, ప్రమాదాన్ని వెలుగులోకి రాకుండా ప్రయత్నించిన "లారా" యాజమాన్యంపై పూర్తి విచారణ జరిపి "లారా" మైనింగ్ సంస్థ పై వెంటనే పోలీస్ కేసు నమోదు చేసి గాయపడ్డ బాధితుడికి కార్మిక చట్టాల ప్రకారం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం పక్కన బుధవారం గ్రామోద్యోగ్ వికాస్ యోజన(2025) స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథక ముఖ్య ఉద్దేశం ఏందంటే గ్రామీణ ఉద్యోగ రహిత యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు ఈ పథకం ద్వారా ఖాది మరియు విలేజ్ ఇండస్ట్రీ కమిషన్ మెరుగైన సాధనాలు యంత్రాలు మద్దతు సేవలు ఆదాయాన్ని మరియు ఉత్పత్తిని పెంచడం కోసం శిక్షణను అందిస్తుంది ఈ పథకం యొక్క లబ్ధిదారులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పరిమితి లేదా నైపుణ్యాలు దీని యువకులు, ఖాదీ పరిశ్రమలో పనిచేసే కళాకారులు, ఎంఎస్ఎంఈ రంగంలో వివిధ కళాకారులు పరిశ్రమలు, పెట్టుబడి పెట్టాలని భావించే పారిశ్రామిక వేత్తలు,దీనిని అమలు చేయు విధానం ఎలా అంటే జిల్లాస్థాయి లేకపోతే కష్టం ఆధారంగా కళాకారులకు అవసరమైన మెషిన్లను పంపిణీ చేస్తారు, శిక్షణ సాంకేతిక ఆధునికరణ మార్కెట్ ఎక్స్పో ఇచ్చేలా పథకం రూపొందించారు, పెట్టుబడి మరియు ఆర్థిక సహాయం ప్రభుత్వం తరఫున నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కావున నిరుద్యోగ యువతీ యువకులు గ్రామాలలో ని యువకులు ఇంత మంచి సదా అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఏడి రాములు మరియు సెంటర్ ఇంచార్జ్ నగేష్ మరియు మండల అధ్యక్షులు తాహెర్ అలీ పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డీపేట్ గ్రామంలో మెదక్ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ద్వారా మరియు నిజాంపేట్ సంఘం కేంద్రం పరిధిలో రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకటి డీసీఎంఎస్ మరియు మరొకటి సొసైటీ ద్వారా మరియు మునిగేపల్లి గ్రామంలో మెదక్ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ద్వారా బుధవారం వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను రైతులకే మొదటగా చేందలనే ఉద్దేశంతో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇష్టానుసారంగా తరుగు పేరు మీద 6 నుంచి 7 కిలోల తరుగు తీసేవారని రైతులకు ఎంతో నష్టం చేసేవారని కానీ మా ప్రభుత్వం మరియు నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒక్కటిన్నర కిలోల కన్నా ఎక్కువ తరుగు తీయొద్దని అధికారులకు చెప్పడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని మరియు వారి ధాన్యానికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తున్నామని అలాగే సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా 500 బోనస్ను మా ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ ఎంపీడీవో సంగ్రామ్ తదితర ఉన్నతాధికారులు మరియు నిజాంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ జికల వెంకటేశం మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ముఖ్య నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు




# కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నారాయణ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పరి వెంకన్న గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది నివాసానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఇట్టి విషయం తెలుసుకుని బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగు సూచనలు చేసిన నా.ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి వెంట మాజీ ఎంపీటీసీ దత్తు గౌడ్, సాయి రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




బుధవారం సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నేతృత్వంలో పోలీసులకు మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది ఈ వైద్య శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులు పై అవగాహన కల్పించుటకై జిల్లా ఎస్పీ కలెక్టర్ ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ పోలీసులకు దేహదారుఢ్యం అవసరమని అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ జిల్లాకు సేవ చేయాలని కోరారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం 24 గంటలు పని చేసి పోలీసులకు ఆరోగ్యంగా ఉండడం ఎంతో అవసరమని పోలీసుల సేవలు మరువలేనివని ఈ పని ఒత్తిడి వల్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపలేకపోతున్నారని వారికోసం ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్పీపరితోష్ పంకజ్ ని అభినందించారు. అక్కడికి విచ్చేసినటువంటి డాక్టర్ల కు అభినందనలు తెలియజేశారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటూ విధులు నిర్వహిస్తే సమాజం కూడా ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజనేయులు, డాక్టర్ ఆనంద్, డాక్టర్ స్వామి గౌడ్, డాక్టర్ కిరణ్,చక్రపాణి హరికుమార్ గౌడ్, గాయత్రి డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కు ఫిర్యాదు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని వార్డుల విభజన ప్రక్రియ లో అవకతవకలు జరిగాయని బుధవారం గ్రామస్తులతో అఖిలపక్ష నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి కి వినతి పత్రాన్ని అందజేశారు. వార్డుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయిలో సమీక్షించి మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. గతంలో జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని రాయని చెరువు ఉండేదని, మున్సిపాలిటీ సమీకరణంతో రాయని చెరువు జంగంపేట వార్డులోకి కేటాయించడం పునర్ సమీక్షించి జిన్నారం వార్డ్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల కేటాయింపు ప్రక్రియపై ప్రజల అభిప్రాయాలను అభ్యంతరాలను స్వీకరించి అందరి ఆమోదంతోనే వార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని కమిషనర్ ఈ మేరకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంధం కొమ్ము రహదారి రూపు రేఖలు మారుస్తున్న వేగవంతమైన పనులు..

**త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..**
**రహదారి విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం..**
**45 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ..**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలన్న లక్ష్యంతో చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్మ మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు 45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బంధం కొమ్ము పరిధిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రహదారి విస్తరణ పనుల అంశంలో సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప కాలువలు పూర్తి చేయాలి

**ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ కు విజ్ఞప్తి చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**



**దుబ్బాక మేజర్ న్యూస్:**

కెసిఆర్ హయాంలో దుబ్బాక నియోజకవర్గం లో మల్లన్న సాగర్ లాంటి భారీ ప్రాజెక్టు నిర్మించుకొని, ప్రధాన కాలువలు నిర్మించుకోవడం జరిగిందని, ఉప కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్రుష్టి సారించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ కు విజ్ఞప్తి చేశారు. అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని నగరం పరిధిలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా ఇంచార్జి మంత్రి తో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ప్రాజెక్టు నిర్మించుకున్నా ఉప కాలువలు లేవని, రైతులకు సాగునీటి గోస తీరడం లేదన్నారు. యాసంగి లో సాగు పెరిగే అవకాశం ఉంది కావున ఉప కాలువలు నిర్మిస్తే యాసంగి లో నీటి సమస్యలు ఉండే అవకాశం లేదన్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా,చూడాలని, రవాణా, గోదాం సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం తో రైతులు క్వింటాల్ కు రూ : 500 వరకు నష్ట పోతున్నారని, వెంటనే ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి పై పూర్తి స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు. ఇటీవల కురిసిన భారీ.వర్షాల మూలంగా రోడ్లు దెబ్బతిన్నాయని . వాటిని వెంటనే బాగు చేయాలని కోరారు. కెసిఆర్ హయాంలో పురుడు పోసుకున్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం మూలంగా నిరుపేద వధువులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన కితాబిచ్చారు. చెక్కుల కోసం లబ్ధిదారులను గంటల తరబడి వేచి చూడేలా చూసేలా చేయడం సరికాదని వారి కనీసం తాగునీరు కూడా ఇవ్వడం చెక్కుల కోసం లబ్ధిదారులను గంటల తరబడి వేచి చూసేలా చేయడం సరికాదని వారికి కనీసం తాగునీరు కూడా ఇవ్వకపోవడం పద్ధతి కాదని అధికారులను ఆయన హెచ్చరించారు. కార్యక్రమం సందర్భంగా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ..కలెక్టర్ హైమావతి , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లు పుష్పగుచ్చాము అందించి స్వాగతం పలికారు.



# ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతోనే ఉద్యోగులకు గుర్తింపు.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా పంచాయతీ అధికారిని దేవకి దేవి అన్నారు. గత ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందించే ఉత్తమ అవార్డుకు మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఎంపికయ్యారు. కొన్ని అనివార్య కారణాలవల్ల అవార్డును తీసుకోలేకపోవడంతో బుధవారం మాధవ్ జాదవ్ కు డిపిఓ ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా మాధవ్ జాదవ్ గ్రామానికి చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. తనకు అవార్డు రావడంతో సంతోషంగా ఉందని అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 5కిలోల 500గ్రాముల లార్జ్ ఒవేరియన్ మాస్ గడ్డను తొలగించిన డాక్టర్ హేమ రాజ్ సింగ్..



దుబ్బాక వంద పడకలా ఆసుపత్రిలో 5కిలలో 500గ్రాముల లార్జ్ ఓవరియన్ మాస్ గడ్డను తొలిగించడం జరిగిందని డాక్టర్ హేమ రాజ్ సింగ్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపెట మండలం శ్రీగాదా గ్రామానికి చెందిన మమత 40సంవత్సరాలు గత కొన్నిరోజులు గా తీవ్ర కడిపునొప్పితో బాధ పడుతుండగా రెండు రోజుల క్రితం ఆసుపత్రి రాగ వైద్య పరీక్షల అనంతరం రక్త ము తక్కువ ఉంటే రెండు గ్రాముల రక్తం ఎక్కించి ఈరోజు రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వేముల మమత. కు ఆపరేషన్ చేసి సుమారు 5కిలోల 500గ్రాముల ఓవరియన్ గడ్డను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ మత్తు డాక్టర్ రాఘవేందర్ కలిసి గడ్డను తొలగించడం జరిగింది ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

# కిసాన్ కపాస్ యాప్ ద్వారానే పత్తిని విక్రయించాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

కిసాన్ కపాస్ యాప్ ద్వారా రైతులు తప్పనిసరిగా పత్తిని విక్రయించాలని మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తిని విక్రయించే ముందు రైతులు తప్పనిసరిగా కిసాన్ కపాస్ యాప్ ద్వారా ఆన్లైన్లోనే స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించాలన్నారు. సీసీఐ నిబంధన ప్రకారం పత్తి నాణ్యత ఉండాలని ఆధార్ కార్డు పట్టాదారు పాసుబుక్ బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ ను కపాస్ యాప్ లో ఎంట్రీ చేసుకోవాలన్నారు. రైతులు నిర్ణయించిన తేదీ ఎంపిక చేసుకున్న బిల్లు వారం లో స్లాట్ ద్వారా బుక్ చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాల కోసం దగ్గర్లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లను సంప్రదించాలని సూచించారు.

## నీళ్ల కోసం మరో ఉద్యమం దుబ్బాక కు నీళ్లు ఇవ్వక పోతే...

# హైదరాబాద్ కు వెళ్లే మల్లన్న సాగర్ జలాలను అడ్డుకుంటాం...



**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**

**దుబ్బాక మేజర్ న్యూస్:**

కెసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు ప్రధాన కాలువలు నిర్మిస్తే. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదని నిర్మించిన కాలువల్లో మట్టి కూడా తీయడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. దుబ్బాక పట్టణ మండల పరిధిలో పలు గ్రామాల్లో ఐకేపీ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఆయన ప్రారంభించారు.సుమారు రెండేళ్ల కాలంగా కాలువలు నిర్మించి నీళ్లు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు మూలంగా తాము సర్వం కోల్పోయామని మా కడుపు నింపిన తర్వాతే బయటకు నీళ్లు తీసుకెళ్లాలని లేని పక్షం లో మల్లన్న సాగర్ వద్ద గోదావరి జలాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. మల్లన్న సాగర్ నిర్మాణం మూలంగా తొగుట మండలంలోని గ్రామాలు కోల్పోవడంతో సర్వకోల్పయరని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది




**మేజర్ న్యూస్, నంగునూరు:-**

అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని అని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నంగునూరు మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 11 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి మంచి సేవ చేసే విధంగా తయారు చేయాలన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని కాలానుగుణంగా కొత్త కొత్త అంశాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వృత్యాంతర శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించాలని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో మెళకువలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు తెలియజేసి వారి తెలివితేటలు పెంచే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు, సన్మానంతో ఉపాధ్యాయులకు మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జానయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు పార్థసారథి, మనీష్ కుమార్, జైపాల్ యాదవ్, హరికిషన్, బిక్షపతి, బాలకిషన్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఓపెన్ హౌస్ లో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా విద్యార్థులకు పోలీసుల విధులపై



అవగాహన కల్పించారు. రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్, తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి చెప్పారు, అలాగే వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడుతారు తదితర విషయాలను వివరించడమే కాకుండా విద్యార్థులతో వైర్లెస్ సెట్ లో సంబంధిత అధికారులతో మాట్లాడించారు, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై వివరించి చెప్పారు, పాపన్నపేట పోలీస్ స్టేషన్ లోనే స్మారక స్థూపం ఎందుకు ఏర్పాటు చేశారని విద్యార్థులు అడగగా గతంలో పోలీస్ స్టేషన్ ను నక్సలైట్లు పేల్చివేసి ఐదుగురు ప్రాణాలను బలిగొన్నందున స్మారక స్థూపంగా దీన్ని నిర్మించినట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఏఎస్ఐ దేవిదాస్, కానిస్టేబులు కిషన్, సాయిలు, నర్సింలు, నాను సింగ్ ,మహిళా కానిస్టేబుల్ నాగలక్ష్మి పాపన్నపేట ఉపాధ్యాయులు అంజా గౌడ్, రమేష్, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

తమ తోటి చదువుకున్న మిత్రుడు ఇటీవల మృతి చెందడంతో చిన్ననాటి మిత్రులు మిత్రుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 22 వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరు రామకృష్ణ, ఇటీవల మృతి చెందడంతో అతనితో చదువుకున్నందుకు వారి కుటుంబానికి కొంత ఆత్మస్థైర్యం ఇచ్చేందుకు తమవంతు సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఉన్నారు.ల

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం మెదినిపూర్ మాత్ పల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వబడుతుందని రైతులకు సూచించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ ఏపీఎం విజయనిర్మల ఎంపీడీవో రాంప్రసాద్ ఏవో గోవిందరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు రెడ్డమైన రవీందర్ ఫ్యాక్స్ డైరెక్టర్ నరసింహ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆండాలమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు

## జాగ్రత్తలు పాటించాలి

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

రైతులు తమ పంట పొలాల్లో పత్తి తీసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారి కృష్ణ సూచించారు. బుధవారం పెద్ద శంకరంపేట తో పాటు ఉత్తులూర్ తదితర గ్రామాల్లో రైతులకు పలు జాగ్రత్తలపై వివరించారు. ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు మాత్రమే పత్తి తీస్తే శాతం ఎక్కువగా ఉంటుందని కాయను పూర్తిగా తోల్చకుండా పైన పత్తిని మాత్రమే తీయాలని సూచించారు. మూడు విడతలుగా పత్తిని తీసే అవకాశం ఉందని రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు వినీత్, అఖిల్, మమత తదితరులున్నారు.



# రైతులకు కపస్ కిసాన్ పై అవగాహన




**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సిరూర్ గ్రామంలో బుధవారం నాడు ఏఈఓ దీపిక రైతులకు కపస్ కిసాన్ యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది రైతులకు భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క రైతు ఈ యొక్క సీజన్ కు పత్తిని అమ్ముకొనుటకు కపాస్ కిసాన్ అనే యాప్ వేదిక కానుంది. ఈ ఆప్ ద్వారా రైతులు తాము పండించిన పత్తి పంటను కపాస్ కిసాన్ అను యాప్ లో స్లాట్ బుకింగ్ పద్ధతి ద్వారా నమోదు చేసుకొని తమ పంటను నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా మరియు వేచి ఉండే బాధ లేకుండా అమ్ముకొనబడును. ఈ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు రైతులకు ఉపయోగపడుతుంది రైతులు ఎవరైనా 2018 సంవత్సరం తర్వాత మొబైల్ నంబరు మార్చి కొత్త నంబరు తీసుకున్న వారు కానీ,లేదా ఏదైనా కారణాల రీత్యా మొబైల్ నేంబరు మార్చుకున్న వారు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీ మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరు మరియు ఫోన్ నంబరు అప్డేషన్ కు ఆఖరు తేదీ:- 22-10-2025 ఇది అత్యంత ముఖ్యమైన విషయం అని కావున ఎవరు అశ్రద్ధ చేసిన కూడా రేపటి రోజున మీరు పంటను అమ్ముకోలేరు కావున రైతులు నిర్లక్ష్యం చేయకూడదని ఏఈఓ దీపిక తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ బాసిత్ పటేల్,అంబాదాస్, శివరాములు, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని సంజీవన్ రావు పేట్ (సెర్ప్/ఐకెపి) ద్వారా మరియు తుర్కపల్లి గ్రామంలో (సెర్ప్/ఐకెపి) ద్వారా బుధవారం వానకాలం ( ఖరీఫ్)వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను రైతులకే మొదటగా చేందలనే ఉద్దేశంతో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని



ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇష్టానుసారంగా తరుగు పేరు మీద 6 నుంచి 7 కిలోల తరుగు తీసేవారని రైతులకు ఎంతో నష్టం చేసేవారని కానీ మా ప్రభుత్వం మరియు నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒక్కటిన్నర కిలోల కన్నా ఎక్కువ తరుగు తీయొద్దని అధికారులకు చెప్పడం జరిగింది అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని మరియు వారి ధాన్యానికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తున్నామని అలాగే సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా 500 బోనస్ను మా ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఎన్నికల్లో ఇచ్చిన పథకాలే కాకుండా మొన్న జరిగిన గ్రూప్ 1 గ్రూప్ 2 లో క్వాలిఫై అయిన విద్యార్థులకు ఉద్యోగాలు గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ తదితరు ఉన్నతాధికారులు మరియు నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

# పేకాట రాయళ్ళు అరెస్ట్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం నాడు 12 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసిన రాయికోడ్ పోలీసులు రాయికోడ్. మండలంలోని ఎనికేపల్లి, చిమ్నపూర్, రాయికోడ్ గ్రామాల్లో పేకాట ఆడుతున్న 12 మందిని రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ అరెస్ట్ చేశారు.తమకు నమ్మదగిన అందిన విశ్వాసనీయ సమాచారం తో ఆయా గ్రామాల్లోని పేకాట స్థావరాలపై తమ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఎనికెపల్లి లో నలుగురిని, చిమ్నపూర్ లో ఐదుగురిన రాయికోడ్ లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.వారిపై నగాదు 32,650 ల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు

# బాలవిహార్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బలవిహార్ పార్క్ లో చివరి దశలో ఉన్న సుందరీకరణ పనులలో భాగంగా సుమారు 55.00 లక్షలతో ఔట్సైడ్ గ్రానైట్ పనులను స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అన్ని విభాగాల అధికారులు అనగా ఇంజనీరింగ్ డిఈ కృష్ణవేణి,ఏఈ దివ్య,యుబిడి మేనేజర్ మానస,సానిటేషన్ సూపర్వైజర్ కేశవులు లతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అలాగే ఇప్పటి వరకు ఈరోజు శంకుస్థాపన తో కలిపి సుమారు 3.50 కోట్ల(పార్క్ లో గ్రావెల్ ఫిల్లింగ్,వాకింగ్ ట్రాక్,గజేబో,కాంపౌండ్ వాల్ రైజింగ్,గేట్లు,ఓపెన్ జిమ్,ప్లే ఆపరేటర్స్,యూబిడి ద్వారా గ్రీనరీ,ఎలక్ట్రికల్ డిజైన్ పోల్స్,లైటింగ్,ఇన్సైడ్,ఔట్సైడ్ గ్రానైట్ మార్బల్,పార్క్ సైన్ బోర్డు,పెయింటింగ్,ఇతర ఇతర పనుల) నిధులతో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించి,అనంతరం అన్ని విభాగాల అధికారులతో కలిసి చివరి దశలో ఉన్న అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి నెలరోజులలో,గ్రానైట్,గ్రీనరీ,పెయింటింగ్,లైటింగ్ ఇతర ఇతర పనులు పూర్తి అవ్వాలి అని,నెలరోజులలో మంత్రివర్యులు,ఎంఎల్ఏ గార్ల ఆధ్వర్యంలో ప్రారంబోస్తావా కార్యక్రమం ఉన్నది అని తెలిపిన కార్పొరేటర్. వారితో స్థానిక నాయకులు సిఎం మల్లేష్,పీటర్,సామ్రాట్,బైకన్ నవీన్ యాదవ్,శ్రీశైలం ముదిరాజ్,ఎల్వర్తి మల్లేష్,నవీన్ గౌడ్, మల్లేష్,నాగ భూషణం, రమేష్, హన్మంతు, ఉమసేన తదితరులు.



# వచ్చే నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

వచ్చేనెల నవంబర్ లో రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. నవంబర్ నెలలో పాఠశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయిలో పచ్చదనం పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆధునికరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



మెదక్ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మేలుకొలుపు కళాబృందం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సురేందర్ సికిందర్ రాములు అన్నారు బుధవారం మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు, బాలయ్య వివాహాలు, సైబర్ నెలలపై వారు అవగాహన కల్పించారు సూచించారు. బ్యాంకుల నుండి అపరిచిత కాల్చి వస్తే స్పందించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఈజిఎస్ పనులకు గ్రామసభలు నిర్వహించాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



గ్రామాలలో త్వరలో ప్రారంభం కానున్న ఉపాధిహామీ పనులకు సంభందించి గ్రామసభలను నిర్వహించాలని ఎంపీడీఓ షాకీర్అలీ ఈజిఎస్ సిబ్బందికి సూచించారు. గ్రామాల వారిగా పనులను గుర్తించాలని, నర్సరీల ఏర్పాటు, కూలీల ఆధార్ ఈకేవైసీ సక్రమంగా చేపట్టాలని, పనులపై కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్హుస్సేన్, ఈజిఎస్ ఏపిఓ సంతోష్కుమార్, ఈసి నవాజుద్దిన్ తదితరులునారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కౌడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం నాడు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన కాదు వంచన పాలననీ, సంక్షేమ పథకాలపై అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. గడిచిన ఇరవై రెండు నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్ తోపాటు యువ నాయకులు పోల నవీన్ కుమార్, కౌడిపల్లి మండల యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్, యూసుఫ్, రమేష్, అనిల్, శ్రీకాంత్, దశత్ గౌడ్ ప్రచారంలో పాల్గొనడం జరిగింది.



# ఉచిత మెగా వైద్య శిబిరం



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఉన్నదాంట్లో కొంత మందికి సేవ చేయాలనే లక్ష్యంతో డాక్టర్ మోహన్ నాయక్ ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఉమ్మడి మండలాల ప్రజలకు నేనున్నానంటూ ఆర్థిక సహాయాలు అందిస్తూ గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్,వై వెంకటేశం, మారుతి,నాగరాజు, గరుగుల శ్రీనివాస్, సామలమహేష్,రమేష్, కొమ్మట సుధాకర్,రాజు నాయక్, బాబు నాయక్, నరేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు తప్పని తిప్పలు

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట ఆర్టీసీ బస్టాండ్ లో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. రామాయంపేట నుండి హైదరాబాద్ కు బస్సులు వస్తున్నాయి కానీ నిజామాబాద్,నిర్మల్, ఆర్మూర్,వెళ్లాలంటే బస్టాండులోకి బస్సులు రాక ప్రయాణికులు నరకయాతన గురవుతున్నారు. రామాయంపేట కు బైపాస్ సౌకర్యం ఉండడంతో బస్సులు లోపలికి రావడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండులోకి బస్సులు వచ్చేలా చూడాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నర్సగల శివయ్య టేకుమల సత్యనారాయణ వానప్ప గారి నవీన్ రెడ్డి భూమా రమేష్ బానప్ప గారి నర్సారెడ్డి సంజీవరెడ్డి మంగలి ప్రభాకర్ భాస్కర్ రెడ్డి దిద్దిరాజు జాలిగామ నర్స గౌడ్ బోనాల సత్తయ్య బండమీది రత్నం మదూరు స్వామి కమ్మర్ రమేష్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు





